విచారణ అధికారిని మార్చాలని ఎస్పీకి ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

వేణుగోపాల్ కాలనీ కూల్చివేత ఘటనలో దోషులను గుర్తించడంలో అలసత్వం వహిస్తున్నారని, విచారణ అధికారిగా డిఎస్‌పి స్థాయి వారిని కేటాయించాలని వేణుగోపాల్ కాలనీవాసులు ఎస్‌పి హర్షవర్ధన్‌రాజుకు శనివారం ఫిర్యాదు చేశారు. మే 26న సోమవారం రాత్రి 11.45 గంటలకు 300 మంది రౌడీలు ఏడు జేసీబీలను, ఒక ట్రాక్టర్ తీసుకొచ్చి కరెంట్ కట్ చేసి ఇళ్లను ధ్వంసం చేశారన్నారు. ఈ ఘటనలో కేసులు నమోదు చేయడం, విచారణ వేగవంతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం కనిపిస్తోందని బాధితులు వాపోయారు. ఘటన జరగడానికి కారకులైన విశ్రాంత ఐఆర్ఎస్ సిఎన్ రాజన్‌బాబు, ఆయన భార్య సి.నిర్మల, వెంకటరమణారెడ్డి, చంద్రగిరి మస్తాన్, మునిరెడ్డిలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విన్నవించారు. లక్షలు పెట్టి కొన్న స్థలాల్లో ఇళ్ల పునర్నిర్మాణం చేపట్టేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాగే తాత్సారం చేస్తే తమ ఇళ్లకే కాదు, తమకూ రక్షణ ఉండదని వాపోయారు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో సిపిఎం నాయకులు బుజ్జి, వేణుగోపాల్ కాలనీ నిరాశ్రయులు చంద్రకళ, పద్మావతి, రిషి, శ్రీరామ్‌నాయక్ పాల్గొన్నారు.

ఫీజుల టెన్షన్...

- ప్రారంభం కానున్న విద్యాసంవత్సరం
- 50 శాతం పెరిగిన పుస్తకాల ధరలు, ఫీజులు
- ఒక్కో కుటుంబంపై రూ 50 వేల నుంచి లక్షపైనే భారం
- హడలిపోతున్నా...అప్పులకూ వెనుకాడని వైనం

ప్రజాశక్తి- తిరుపతి

ఇన్నాళ్లూ వేసవి సెలవులతో విద్యార్థులు సేద తీరారు. అయితే వారి తల్లిదండ్రుల్లో అటెన్షన్ మొదలవుతోంది. 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో 'వామ్మో జూన్ ' అంటూ హడలెత్తిపోతున్నారు. ఇపుడిపుడే తొలకరి వర్షాలు కురియడం, ఇదే సమయంలో ఎరువులు, విత్తనాలు కొనుగోలుకు పెట్టుబడులు పెట్టాల్సివస్తోంది. ఇంకో వైపేమో పిల్లల్ని బడుల్లో చేర్పించడం, అడ్మిషన్లు, పుస్తకాలు, బ్యాగులు, ఫీజులు, యూనిఫాం అంటూ బోలెడు ఖర్చుల గురించి ఆలోచించి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎల్‌కేజీ నుంచి పదో తరగతి, ఇంటర్మీడియెట్ వరకు టర్మ్‌ఫీజులు, బస్సు రవాణా, ఇతరాలు కలిపితే రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చు అవుతోంది. కార్పొరేట్ స్థాయికి వెళ్తే రూ.లక్ష వరకు ఖర్చు అవుతోంది. మరోవైపు హాస్టల్ ఫీజులు అదనపు భారం. ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న తల్లిదండ్రులు వారి చదువుల ఖర్చులపై లెక్కలేసుకోవడమే కాకుండా అప్పుల కోసం వెతుకులాటనూ ప్రారంభించాల్సి వస్తోంది. ఇదే అదనుగా భావించిన కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు అడ్డూ, అదుపు లేకుండా 'ఫీజులం' ప్రదర్శిస్తున్నాయి. దీంతో ప్రతి ఇంటిలోనూ రూ 50 వేల ఖర్చు నుంచి 1 లక్ష వరకు అదనపు భారం మోయాల్సి వస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపో తుండటం గమనార్హం.

ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాదీ పుస్తకాలు, దుస్తులు, నోట్‌పుస్తకాల ధరలు పెరిగాయి. ఐదోతరగతి వరకు ప్రయివేటు యాజమాన్యాలు వారి ఇష్టమైన పుస్తకాలను బోధించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీంతో వారు చెప్పిన పుస్తకాలే కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రయివేటు పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రెండు స్కూల్ డ్రెస్సులతో పాటు శనివారం మరో ప్రత్యేకమైన డ్రెస్‌ను యాజమాన్యాలు కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్నాయి. ఒక్కో డ్రెస్ ధర పదిహేను వందల నుంచి రూ.మూడు వేల వరకు ఉన్నాయి. వీటితో పాటు స్కూల్ బ్యాగులు కూడా రూ.ఐదు వందల నుంచి రూ. వెయ్యి వరకు ఉంది. బూట్ల ధరలు కూడా ఒక్కో జత రూ. వెయ్యి నుంచి రూ.రెండువేల వరకు ఉన్నాయి. గతేడాది రూ.60 ఉన్న నోటు పుస్తకం ధర ఈ ఏడాది రూ.75 పైమాటే. గతేడాది ఆరో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలకు రూ.వెయ్యి వరకూ ఖర్చయితే ఈ సంవత్సరం కనీసంగా రూ.1500 వరకూ వెచ్చించాల్సిన పరిస్థితి. కంపాక్స్ బాక్సులు, పెన్నులు, డ్రాయింగ్ బాక్సులు ఇలా వివిధ వస్తువులకు ఆయా తరగతులను బట్టి రూ.3 వేల నుంచి రూ.ఐదు వేల వరకూ ఖర్చవుతాయి. ఇలా సగటున ఒక్కో విద్యార్థికి జూన్ నెలలో ఖర్చు రూ.15వేల నుంచి రూ.30వేల వరకు అవుతోంది. ఇదంతా స్కూల్ ఫీజులు, డొనేషన్లు కాదు సుమా..! కేవలం ఇతర ఖర్చులే.. పైగా వీటన్నింటినీ ఆయా విద్యాసంస్థల ఆవరణలోని దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలంటూ షరతులు విధిస్తుండటం శోచనీయం. ఇవి మార్కెట్‌లోని రేటుకంటే అదనంగా 30 నుంచి 50శాతం ఎక్కువ వసూలు చేస్తున్నాయి. ఈతతంగమంతా జీవో నెంబర్ 1, విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకమైనా విద్యాశాఖాధికారులు పట్టించుకోకపోవడం యాజమన్యాలకు విద్యావ్యాపారంతో పాటు పుస్తకాలు, దుస్తుల వ్యాపారం కూడా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగిపోతున్నది.

ఇద్దరికి లక్ష 30వేలయ్యింది : శ్రీనివాసులు, కాంట్రాక్టు ఉద్యోగి

నాకు ఇద్దరు పిల్లలు. ఒకరు 9వ తరగతి, మరొకరు 10వ తరగతి. ఎస్‌టివి నగర్‌లోని సాధారణ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. స్కూలు ఫీజు, యూనిఫాం, బుక్స్ తదితరాలన్నీ కలిపి లక్షా 30వేలు అవుతోంది. నాకు జీతం సక్రమంగా నెలనెలా రాకపోవడంతో ఏంచేయాలో దిక్కుతోచడం లేదు. జూన్ నెల వచ్చిందంటేనే భయం పట్టుకుంటుంది. స్నేహితుని అప్పు అడిగినా సర్దుబాటు కాలేదు.

నగలు తాకట్టు పెట్టాను సలీమా, తిరుమలనగర్

నాకు మూడో తరగతి చదువుతున్న పాప ఉంది. మా ఆయన ఓ బ్యాటరీ కంపెనీ ఫ్యాక్టరీలో పనిచేస్తారు. మంగళంలో ఉన్న సిబిఎస్ఈ పాఠశాలలో చేర్పించాను. యూనిఫాం స్టేషనరీ కాకుండానే లక్ష రూపాయలు అవుతుందని తెగేసి చెప్పారు. పాప భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని బంగారు నగలను తాకట్టు పెట్టి మరీ స్కూల్లో చేర్పించాను. ఈ ఏడాదంతా ఆ అప్పు తీర్చుకుంటాను.

బయట కొంటే ఒప్పుకోరు : భారతి, మహిళా ఆటో డ్రైవర్

నేను రాస్ సంస్థ ద్వారా డ్రైవింగ్ నేర్చుకుని ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాను. నా ఇద్దరు పిల్లలు మంగళంలోని ఓ స్కూల్లో చదువుతున్నారు. వారికి యూనిఫామ్, టై, బ్యాడ్జి, షూ, బుక్స్, టెక్స్ బుక్స్ ఇవన్నీ వారి స్కూల్లో కొనుగోలు చేయాల్సిందే. బయటకు వస్తే ఏమాత్రం ఒప్పుకోరు. మా దగ్గరే కొనాల్సిందేనంటూ తీవ్ర ఒత్తిడి తీస్తున్నారు. బయట మార్కెట్ రేట్ కి స్కూల్లో ధరకూ రెండింతలు తేడా ఉంటుంది. అయినా తప్పని స్థితిలో కొనుక్కోవాల్సి వస్తోంది.

'సర్'ప్లస్... హెల్ప్'లెస్'

- టీచర్లలో 'బదిలీ' ఆందోళన
- అయోమయంలో 457 మంది అయ్యోర్లు
- సర్దుబాటు జీవోపై జాప్యం
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ

ప్రజాశక్తి- తిరుపతి

విద్యాశాఖలో సర్‌ప్లస్ పోస్టుల సర్దుబాటును సవరించడానికి అవసరమైన సవరణ జీవోల విడుదలలో జాప్యం తో ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తరగతిలో విద్యార్థుల సంఖ్య 49 దాటితే రెండో సెక్షన్‌ను మంజూరులో ఉపాధ్యాయల పోస్టుల భర్తీలో నష్టం వాటిలితే చూస్తూ ఊరుకోబోమంటూ ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. జిల్లాలో బదిలీకి దరఖాస్తు చేసుకున్న స్కూల్ అసిస్టెంట్లను సర్‌ప్లస్/ సర్దుబాటు నుంచి తప్పిస్తామని, వారి ట్రాన్స్‌ఫర్ అప్లికేషన్లను రద్దు పై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో పోరాటం తప్పదంటూ ఉపాధ్యాయ నేతలు పేర్కొంటున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ మార్గదర్శకాల మేరకు సబ్జెక్టుల వారీగా టీచర్లను గుర్తించి, సంబంధిత పోస్టులను ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేయడంలో ఇంకా స్పష్టత రాలేదు. సర్‌ప్లస్ స్కూల్ అసిస్టెంట్లుగా మొత్తం 457మందిని విద్యాశాఖ గుర్తించింది. నిబంధనల ప్రకారం సర్‌ప్లస్ ఉపాధ్యాయులందరూ బదిలీకి దరఖాస్తుచేయడానికి దాదాపుగా గడువు ముగియనుంది . అయినా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తరగతిలో విద్యార్థుల సంఖ్య 49 దాటితే రెండో సెక్షన్‌ను మంజూరు చేయడంతోపాటు, ఆ మేరకు ఇప్పటికే జరిగిన సర్‌ప్లస్ పోస్టుల సర్దుబాటును సవరించడానికి అవసరమైన సవరణ జీవోల విడుదలలో జాప్యం అవుతూనే ఉంది. అయితే విద్యార్థుల సంఖ్య 49 దాటినచోట్ల రెండోసెక్షన్ ఇచ్చేందుకు ఇటీవల ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన చర్చల సందర్భంగా అంగీకారం తెలిపింది. కానీ ఇంతవరకు సవరణ జీవోలు విడుదల కాకపోవడంతో తొలుత గుర్తించిన స్కూల్ అసిస్టెంట్లను తప్పనిసరిగా బదిలీ దరఖాస్తు చేయాల్సిందిగా అధికారులు ఒత్తిడి చేస్తున్నటం గమనార్హం.

అన్యాయం జరిగితే ఉద్యమిస్తాం : జీవి రమణ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

హైస్కూల్లులో 54మంది విద్యార్థులు ఉంటేనే 2వ పోస్టు కేటాయిస్తామనే వైఖరి తీసుకోవడం వల్ల ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ముఖ్యంగా గణితం, ఇంగ్లీషు స్కూలు అసిస్టెంట్ పోస్టులు సర్‌ప్లస్ అవుతున్నాయి. మోడల్ ప్రైమరీ స్కూల్సుకు ప్రాధాన్యమిస్తూ ఫౌండేషన్ స్కూల్సు, బేసిక్ ప్రైమరీ స్కూల్సును నిర్వీర్యం చేస్తున్నారు. ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుంది.ఉన్నత పాఠశాలల్లో 49మంది విద్యార్థులు ఉంటే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలి. ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ స్కూల్సులో 1:20 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలి. ఏప్రిల్ నాటి రోల్ ఆధారంగా పోస్టుల కేటాయింపు చెయ్యాలి. స్కూలు అసిస్టెంట్లను యుపి, హైస్కూల్సులోనే వినియోగించాలి. అట్లే బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలి. ముఖ్యంగా 2021 తర్వాత రెండుసార్లు రేషనలైజేషన్కు గురైన టీచర్లకు అదనపు పాయింట్లు కేటాయించి న్యాయం చేయాలి.


(ఫైల్‌ఫోటో)

ఉగ్రవాదం, మతోన్మాదం వేర్వేరు కాదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఉగ్రవాదం, మతోన్మాదం వేర్వేరు కాదనీ, ఆ రెండింటితో దేశానికి ముప్పు ఉందని వక్తలు ఉద్ఘాటించారు. ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అంతమొందించడంలో మోడీ సర్కార్ విఫలమైందని ధ్వజమెత్తారు. ఇండియా బ్లాక్, వామపక్ష పార్టీలు, క్రిస్టియన్, ముస్లిం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణ నాలుగు మాడ వీధుల్లో సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. సమైక్యతావాదులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని ఉగ్రవాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ సమగ్రత, సమైక్యతను బలపరుస్తూ ఐక్యతారాగం పాడారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయ కర్త తలపా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఉగ్ర మూకల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన మోడీ సర్కార్ ట్రంప్‌కు తలొగ్గి అర్ధాంతరంగా ముగించిందని మండిపడ్డారు.140 కోట్ల భారతీయుల మనోభావాల్ని ట్రంప్ వద్ద తాకట్టు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటీషర్లకు సలాం కొట్టి పారిపోయిన కాషాయి వాదులు ఉగ్ర మూకల ఏరివేతలోనూ అదే పంథా అవలంభించారని ఎద్దేవా చేశారు. దేశం కోసం పోరాడుతున్న కల్నల్ సోఫియా ఖురేషిపై సైతం కాషాయి వాదులు మత ఆరోపణలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. దేశ సమగ్రతను కాపాడటంలో సమైక్యతావాదులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. లౌకికవాదులు సుందర్ రాజు, ఆంబ్రోస్, కొండయ్య, భాస్కర్, లాల్ బాషా, అన్వర్ బాషా, మీర్జాన్ బాషా, మీర్జావలి, రఫీ, సీపీఎం నేతలు గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, వేణు, గురునాధం, ఈశ్వరయ్య, సంక్రాంతి వెంకటయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి పురవీధుల్లో...

ప్రజాసంఘాల, లౌకికవాదుల సమైక్యతార్యాలీ

- కెవిబిపురంలో సిపిఎం ప్రాంతీయ కమిటి కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ ఉగ్రవాద నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. శనివారం లోరాగిగుంట మసీదు దగ్గర నుంచి దామరకుంట వరకూ సమైక్యతాయాత్ర నిర్వహిస్తూ, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సలీం, గౌస్, మనోహర్, రఫీ, సుబ్రమణ్యం, వర్మ, కుమార్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు కలెక్టరేట్‌లో క్యాంటిన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఏడాది తరువాత ఎట్టకేలకు తిరుపతి కలెక్టరేట్‌లో క్యాంటిన్‌ను ప్రారంభించారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలు ఉండాలని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాలు జారీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో క్యాంటిన్ ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో ధరలను ఉంచారు. అయితే సదరు కాంట్రాక్టర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ కావడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే క్యాంటిన్‌ను రద్దు చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల వరకూ క్యాంటిన్ లేకపోవడంతో సామాన్య ప్రజలు మూడు కిలోమీటర్ల దూరంలోని తిరుచానూరుకు వెళ్లి భోజనం చేసి వచ్చేవారు. తాగునీరు సైతం అందుబాటులో ఉండేవి కావు. అధికార పార్టీకిచెందిన ఓ వ్యక్తికి క్యాంటిన్ నిర్వహించుకోమని చెప్పారు. అయితే భోజనం 70 రూపాయలు, వాటర్ బాటిల్ 25 రూపాయలు, టీ, కాఫీలు 20 రూపాయలపైనే విక్రయిస్తూ సామాన్యులకు అందనంత ఎత్తులో ధరలు ఉండేవి. 'ప్రజాశక్తి'లో 'ప్రజా సమస్యలు సరే... కలెక్టరేట్‌లో సమస్యలివి' అనే శీర్షికన వార్త ప్రచురితమయ్యింది. స్పందించిన కలెక్టర్ వెంకటేశ్వర్ తాగునీటి సమస్యను, టీ, కాఫీలను క్యాన్లలో అందుబాటులో ఉంచారు. అధిక ధరలు అమ్ముతున్న క్యాంటీన్ యజమానిని హెచ్చరించారు. క్యాంటిన్ నిర్వహణకు టెండర్లను ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ఓ కాంట్రాక్టర్ సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండేలా చూసుకుంటానని హామీ ఇవ్వడంతో టెండర్ రద్దు చేసి, ఆ వ్యక్తికి క్యాంటిన్‌ను అప్పగించారు. గత పది రోజుల క్రితం క్యాంటిన్‌ను ప్రారంభించారు. కలెక్టరేట్‌లో పనిచేసే సిబ్బంది, ప్రజలకు ప్రస్తుత క్యాంటిన్ అందుబాటులో ఉంది.

షార్‌లో పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - సూళ్లూరుపేట షార్ రోడ్డు పరిధిలోని మురుగు నీటి కాలువల్లో సిల్ట్ (పూడికతీత) పనులు ప్రభుత్వ ఆదేశాలు మేరకు తుఫాను నీటి పారుదల (స్టార్మ్ వాటర్ డ్రైనేజ్), వర్షకాలం దష్టిలో ఉంచుకొని షార్ రోడ్డు నందు పూర్తిస్థాయిలో మురికి కాలువల్లోని పూడిక మొత్తాన్ని తొలగించడం ప్రారంభించారు. రానున్న వర్షానికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా సజావుగా సాగుతుందని మునిసిపల్ కమిషనర్ కే.చిన్నయ్య తెలిపారు.

గూడూరు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ గా భాను ప్రకాష్ రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ గూడూరు డివిజన్ ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా శ్రీ కాళహస్తి రెవెన్యూ డివిజన్ అధికారి కె.భాను ప్రకాష్ రెడ్డి శనివారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా జూన్ 21 వరకు సెలవు పై వెళ్లారు. దీంతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ భాను ప్రకాష్ రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

శేష జీవితం ఆనందంగా గడపండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఉద్యోగ జీవితం నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు అందరూ తమ శేష జీవితాన్ని ఎంతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో గడపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య అన్నారు. నగరపాలక సంస్థలో షరాబు గా పనిచేస్తున్న శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ నాగేంద్ర, అసిస్టెంట్ ఆడిటర్ లక్ష్మీ సౌజన్య ల ఉద్యోగవిరమణ కార్యక్రమం శనివారం సాయంత్రం రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామినర్ రంగయ్య, ఏసిపి లు బాలాజి, మూర్తి, అకౌంటెంట్ రమేష్, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు పాల్గొన్నారు.

తిరుపతి (మంగళం) : టాస్క్ ఫోర్సులో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందిన సి.కోదండన్ కు ఘనంగా టాస్క్ ఫోర్సు అధికారులు వీడ్కోలు పలికారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ ఆయనకు శాలువ కప్పి, మెమెంటోను అందజేశారు. గతంలో అటవీ శాఖలో విధులు నిర్వర్తించిన కోదండన్, టాస్క్ ఫోర్సు ప్రారంభించినప్పటి నుంచి టాస్క్ ఫోర్సులో విధులు నిర్వహించి, శనివారం ఉద్యోగ విరమణ పొందారని తెలిపారు. ఆయన శేష జీవితం ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ శ్రీనివాస్, సీఐ సురేష్ కుమార్, అడ్మిన్ ఆఫీసర్ పాపారావు, ఏఏఓ లోకనాథం, ఆర్ఎస్ఐ వినోద్ కుమార్, ఎఫ్ఆర్ఓలు మురళీ కృష్ణ, ప్రేమ పాల్గొన్నారు.

5న ఐదు లక్షల మొక్కలు నాటాలి : కలెక్టర్

తిరుపతి టౌన్ : జూన్ ఐదో తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా 5 లక్షల మొక్కలు నాటే మెగా కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో అటవీశాఖ అధికారి వివేక్, ద్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, డిపిఒ సుశీలదేవిలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ ఐదో తేదీ ఐదు లక్షలు మొక్కలు నాటే మెగా కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ ఏడాది ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం ప్రపంచీకరణ థీమ్‌తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. చంద్రగిరి నియోజకవర్గం సంబంధించి చిన్న గొట్టిగల్లు, ఎర్ర వారి పాలెం మండలంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉంటుందని, అక్కడ నిమ్మకాయల తోటల పెంపకం ఉండేలా చూసుకోవాలన్నారు.

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్‌గా ఆర్కాట్ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ 156 దేశాలలో ప్రపంచ పేరుగాంచిన సేవా సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ బెంగుళూరు జిల్లా, ఉమ్మడి చిత్తూర్ జిల్లా లను డిస్ట్రిక్ట్ 317ఇ గాను డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ గా ఆర్కాట్ కృష్ణప్రసాద్ ను నియమిస్తూ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 317ఇ ఎలెక్ట్ గవర్నర్ అశ్వత్ నారాయణ లేఖ ద్వారా తమ సందేశాన్ని పంపారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

8న మిస్, మిస్సెస్ తిరుపతి ఆడిషన్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతిలో ఉన్న యువతుల టాలెంట్ ను బాహ్య ప్రపంచానికి చూపి, తద్వారా వెండి తెరపై అవకాశాలు చూపించాలనే ఉద్దేశంతో లేఖ పింక్ పాటెల్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ హెూటల్ గ్రాండ్ ఆర్చిడ్ వేదికగా ఫ్యాషన్ షో నిర్వహణకు రెండో ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లేఖశ్రీ తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రూ.1500 రుసుముతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఈ ఆడిషన్స్ కు అనుమతి పొందుతారని, 15 నుండి 40 సంవత్సరాల లోపు ఉన్న యువతులు, మహిళలను మిస్ కేటగిరి, మిస్సెస్ కేటగిరీలుగా విభజించి ఆడిషన్స్ జరుగుతాయన్నారు. ఇందులో విజేతలకు రూ.10 వేల రూపాయలు నగదు బహుమతిగా అందజేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 8143685353ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఆడిషన్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆడిషన్స్ నిర్వాహకులు వెంకటరమణ, ఆర్జే హేమంత్, గ్రాఫిక్ హేమంత్, మోడల్ శ్రీజ పాల్గొన్నారు.

ఒకరోజు ముందే లబ్దిదారులకు పింఛన్లు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను అర్హులైన లబ్దిదారులకు శనివారం ఉదయమే ఒక రోజు ముందే అందించింది. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్యతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ లబ్దిదారులకు పింఛన్ అందజేశారు. జిల్లాలో మే నెలకు సంబంధించి జూన్ లో పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,60,379 మంది ఫించన్ దారులకు సుమారు 111.74 కోట్ల రూపాయలు ఒక రోజు ముందుగానే లబ్దిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ భాస్కర్ పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ ..సూపర్ వి'జ్ఞానం'

ప్రజాదృష్టి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

మన చిన్నప్పుడు వేసవి సెలవులంటే గ్రామాల్లోని అమ్మమ్మ, నాయనమ్మ ఇళ్లకు వెళ్లడం, సరదాగా ఆట, పాట, మాటలతో పొద్దుపోయేది.. ఉమ్మడి కుటుంబాల్లో సందడే సందడి.. పిల్లలంతా ఒక్కచోట చేరి రోజంతా ఆటలే ఆటలు.. కాలం మారింది.. బాల్యం 'సెల్‌ఫోన్లో' బందీ అయ్యింది.. ఈ బందీ నుంచి పిల్లల్ని బయట పడేసేందుకు ఈ వేసవి సెలవుల్లో 'సమ్మర్ క్యాంపుల' నిర్వహణ సూపర్‌గా నడిచాయి.. విజ్ఞానాన్ని వినోదంగా అందించాయి.. సూళ్లూరుపేట షార్‌లోనూ, సత్యవేడులోని శ్రీసిటీలోనూ, తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలోనూ కార్యక్రమాలు అలరించాయి. నిర్వాహకులు బుర్రకు పదునుపెట్టే ప్రయత్నంలో సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు.

భావిభారత పౌరుల భవిష్యత్తు సుఖసంతోషాలతో ఉండాలంటే జ్ఞానాన్ని పెంచే విద్య చాలా అవసరం. ప్రస్తుత ఈ పోటీ ప్రపంచంలో కార్పొరేట్ శక్తులు విద్యను సైతం వ్యాపార దక్పథం చూస్తూ, ర్యాంకుల కోసం పిల్లలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయి. కంప్యూటర్ యుగంలో సాంకేతికత కూడా అవసరమే కానీ అవసరానికి మించి వాడితే అది కూడా ప్రమాదమే. చిన్నతనం నుంచి పిల్లలు ఆడుతూ పాడుతూ జీవితాన్ని కొనసాగిస్తారు. ప్రస్తుతం మూడో ఏట నుంచే ప్రి నర్సరీ ప్రారంభం అవుతుంది. అప్పటినుంచి ఒకటే మానసిక ఒత్తిడి.. చదువు చదువు చదువు.. కార్పొరేట్ స్కూల్స్‌లో పిండి రుబ్బినట్లు పిల్లల్ని రుబ్బేస్తున్నారు. బట్టీ చదువులతో 'కంటెంట్' లేకుండా పోతోంది. ఇక వేసవి సెలవులు వస్తే టీవీ, సెల్‌ఫోన్‌ల్లో కూరుకుపోతున్నారు. పూర్తిగా సెల్‌ఫోన్‌కు బానిసలుగా మారిపోతున్నారంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఎంతలా అంటే టెస్ట్ బుక్ లేని విద్యార్థి ఉంటాడేమో కానీ, సెల్ ఫోను లేని విద్యార్థి ఉండడు అనడం అతిశయోక్తి కాదు.

ఈ నేపథ్యంలోనే విద్యార్థులను సెల్‌ఫోన్లకు, మానసిక ఒత్తిడికి దూరంగా ఉంచేందుకు 'సమ్మర్ క్యాంపులు' ఊతమిచ్చాయి. తిరపతి కేంద్రంగా వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ తిరుపతి వారి సహకారంతో ఏప్రిల్ 28 నుండి మే 31 వరకు వేసవి శిక్షణ నిర్వహించారు. వేసవి సెలవుల్లో పిల్లలు సెల్ మాయాజాలంలో పడకుండా ఆటపాటలతో, మానసిక, శారీరక ఒత్తిడిని తట్టుకుని, చదువులంటే కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివేలా ఆటలు, పాటలు, డాన్సులు, నీతి కథలతో ఎంజాయ్ చేసేలా సమ్మర్ క్యాంపు నిర్వహించారు. చిత్రలేఖనం, మ్యాథ్స్ లో మెళుకువలు, కథలు, పాటలు, తెలుగు తప్పులు లేకుండా రాయడం, గుండ్రటి చేతివ్రాత మెళుకువలు, చెస్, స్పోకెన్ ఇంగ్లీష్, విద్యార్థుల శారీరక ధారుఢ్యం, స్వీయరక్షణ కొరకు కర్రసాము, క్లాసికల్ డ్యాన్స్ నేర్పించారు. సమ్మర్ క్యాంపు విద్యార్థులందరిని తిరుపతి లోని రీజనల్ సైన్స్ సెంటర్ కు తీసుకెళ్ళి వారికి సైన్స్ పార్క్, ప్లానిటోరియం, మ్యాజిక్ షో, 3డి షో ప్రదర్శనలు చూపించి అందులో ప్రత్యేకతలను వివరించారు. ఇందులో కంప్యూటర్ శిక్షణ సైతం ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నారు. జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక వాడ శ్రీ సిటీ యాజమాన్యం కూడా విద్యార్థులకు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తూ, విజ్ఞానాన్ని పెంచేందుకు సమ్మర్ క్యాంప్ (వేసవి శిక్షణ శిబిరాలు) నిర్వహించింది. ఏప్రిల్ 9 నుండి మే 30వ తేదీ వరకు 50 రోజులపాటు వేసవి శిక్షణ ఏర్పాటు చేశారు. 9, 10,11 తరగతి చదివి, పరీక్షలు పూర్తయిన 175 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. సుమారు 50 మందికి పైగా విద్యార్థులు 50 రోజులు పాటు నిరంతరంగా పాల్గొనడం గమనార్హం. విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే శాస్త్ర సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించి యువ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దేందుకు ఇస్రో ఆధ్వర్యంలో యువికా-2025 (యువ విజ్ఞాన కార్యక్రమం) పేరుతో 12 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈనెల 19న ప్రారంభమైన ఈ కార్యక్రమం 30 తేదీ ముగిసింది. షార్ కు చెందిన ఏడు కేంద్రాల్లో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, చత్తీస్గడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 49 మంది విద్యార్థులు ఈ శిక్షణకు హాజరయ్యారు. ఇందులో అంతరిక్ష ప్రయోగాలు, నమూనా ఉపగ్రహాలు, ర్యాకెట్ల రూపకల్పన, అంతరిక్ష పరిజ్ఞానంపై సీనియర్ శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించారు. వీటితోపాటు అక్కడక్కడ స్థానికంగా చిన్నచిన్న సంస్థలు, రెండు, మూడు, వారం రోజులపాటు సమ్మర్ క్యాంపులు నిర్వహించి బావి భారత పౌరులైన యువతలో మానసిక శారీరక దఢాన్ని కల్పిస్తూ, విజ్ఞానవంతులుగా వెలిగేందుకు తమ వంతు కృషి చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలను సెల్ఫోన్ మాయాజాలం నుంచి బయట పడేయవచ్చు అని పలువురు మేధావులు పేర్కొన్నారు. ఇలాంటి కషి మరింత జరగాలని ఆశిద్దాం.

తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

సామాజిక పెన్షన్ అందిస్తున్న మట్టం శ్రావణి రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఆమె లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్న లబ్ధిదారునికి రెండు నెలల పెన్షన్లు ఒకేసారి అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరమాపు హేమ కుమార్ రెడ్డి, ఇందుకూరు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణయ్య, శ్యామల, శ్రీనివాసులు, అంకమ్మ, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీతో డ్రోన్ల పంపిణీ

రైతులకు డ్రోన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, టిడిపి కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 80 శాతం రాయితీతో రెండు డ్రోన్లను రైతులకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రోన్ ద్వారా వ్యవసాయం మరింత సులువవుతుందని తెలిపారు. రోజుకు 30 ఎకరాలకు డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, రాజు, శ్రావణి, పులిమి శ్రీనివాసులు, రమేష్, బిల్లు చెంచురామయ్య, చిన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య అధికారిగా మురళీధర్ రెడ్డి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన ఆరోగ్య అధికారిగా శనివారం డాక్టర్ మురళీధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన విద్యానగర్ బదిలీపై సత్యవేడు నియోజకవర్గం, దాసుకుప్పం గ్రామానికి బదిలీ కావడంతో, డాక్టర్ మురళీధర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

తహశీల్దార్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పల్లమాల గిరిజన కాలనీలో, బుచ్చినాయుడు కండ్రిగ పచ్చలమ్మ గుడి దగ్గర శనివారం ఉదయం తహశీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గ్రామంలోని సమస్యలను తహశీల్దార్కు విన్నవించుకున్నారు. భూములకు నష్టపరిహారం, ఇంకుడు గుంట సమస్య, మామిడి పంట నష్టం, డయేరియా వ్యాధులు, పచ్చలమ్మ గుడి దగ్గర బస్సు ఆపడం లేదని మొదలగు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నల్లయ్య, ఎక్సైజ్ ఫీల్డ్ అసిస్టెంట్ రవి, ఏపీఎమ్ వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి

ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు మండలం, పాతవీరపురం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు పాతాలం రంగా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, మునికృష్ణారెడ్డి, ముని రత్నం రెడ్డి, కేశవులు, గురునాథం, ఇసుకతాగేలి ముని రెడ్డి, హరిదాసు రెడ్డి, మునిరత్నం రెడ్డి, రామ్ రెడ్డి, దాము, రవి, జమున, వర్మ తదితరులున్నారు.

నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్: జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి, 6 తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడిందని తిరుపతి విశ్వ పోటీ పరీక్షల సమాచార కేంద్ర అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధిస్తే అత్యుత్తమ ప్రమాణాలతో సీబీఎస్ఈ సిలబస్తో ఉచితంగా చదువు, వసతి, భోజనం కల్పిస్తారు, రెగ్యులర్ చదువుతో పాటు నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. జవహర్ నవోదయాలు దేశ వ్యాప్తంగా 653 ఉన్నాయని, వీటిలో ఏపీలో 15, తెలంగాణలో 9 ఉన్నాయని తెలిపారు. ఒక్కో నవోదయ విద్యాలయంలో గరిష్టంగా 80 మంది విద్యార్థులకు ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తారన్నారు. 2026-2027 విద్యా సంవత్సరంలో ఆయిదో తరగతి చదువుతున్నవారు జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్టు (జెఎన్వీఎస్ఈటీ) రాయడానికి అర్హులు అని తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష 13 డిసెంబర్ 2025 న, దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ : 29/07/2025 అని తెలిపారు. పరీక్షకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి జిల్లాలో పోలీసు యాక్ట్ ఆదివారం నుంచి అమలు చేస్తున్నట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు కానిస్టేబుల్ ప్రాథ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు భద్రతా చర్యల్లో భాగంగా శనివారం నుండి 30.06.202 తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన, ధర్నా కార్యక్రమాలను అనుమతి లేకుండా నిర్వహించరాదని, అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సుస్థిర వ్యవసాయ విధానాలు పాటించండి

ప్రజాశక్తి - కేవిబి పురం: సుస్థిర వ్యవసాయ విధానాలు పాటించటం ద్వారా సాగులో అనవసర ఖర్చు తగ్గించుకొని అధిక ఆదాయం పొందవచ్చని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త రాము కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్లో పండించే నూతన రకాలు, చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం, వ్యవసాయ డ్రోన్లు, జీవన ఎరువుల వినియోగం, రైతు సంక్షేమ పథకాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పాడి పశువుల పోషణ మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారీ ప్రదర్శన నిర్వహించారు. కే.వి.బి పురం మండలం కలత్తూరు, కాట్రపల్లి, రాయపేడు గ్రామాలలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "వికసిత్ కృషి సంకల్ప అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్త డా. సుమంతా కుందూ, శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల ప్రొఫెసర్ డా.జి.గంగరాజు, జిల్లా శిక్షణా కేంద్రం నుండి వేణుగోపాల్, మండల వ్యవసాయాధికారి మురళి, దాసరి జనార్ధన్, రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగాహన కలిగిస్తున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

వ్యవసాయ మెలకువలపై రైతులకు అవగాహన..

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కాటూరు పార్లపల్లి, పల్లమాల గ్రామ పంచాయతీలలోని రైతు సేవ కేంద్రాలలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి వారి ఆధ్వర్యంలో శనివారం రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం తిరుపతి ఉద్యాన పంటల నిపుణుడు సుధాకర్, జాతీయ మెట్ట సేద్య పరిశోధన కేంద్రం హైదరాబాదు శాస్త్రవేత్త సిఆర్ఐ డిప శాస్త్రవేత్త సుమంత్, జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి జి వేణుగోపాలరావు, మండల వ్యవసాయ అధికారిణి భారతి, మండల ఉద్యాన అధికారి శారద, మండల పశుసంవర్ధ వైద్యాధికారి అశ్వినిలు మాట్లాడుతూ భూసార పరీక్షలు, ఎరువుల వాడకం, పిఎండి కిట్లు, పామాయిల్ రాయితీ సాగు, పాడి పశువులతో లాభాలు వంటి విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విజ్ఞాన కేంద్ర సిబ్బంది, గ్రామ వ్యవసాయ అధికారి, సాంకేతిక సలహాదారులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం బాలాజీ నగర్, ప్రగతి కార్యాలయంలో అమరావతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రమణయ్య తల్లి కాయల అంతమ్మ వర్ధంతి సందర్భంగా డాక్టర్ రమణయ్య, డాక్టర్ నిర్మలమ్మ సహాయ సహకారాలతో 50 మంది నిరుపేద మహిళలకు దుస్తులు, వెజిటబుల్ బిర్యాని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్‌రావు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మామడూరు రాదయ్య, పయ్యావుల మురళి నాయుడు, కె ఆర్ ఎం, పిల్లిల్ల శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు, తుపిలి యశ్వంత్, టీవీ రవి, శ్రీ హరి, కృష్ణారెడ్డి, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు మండల వైసీపీ అధ్యక్షుడుగా సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండల వైసీపీ అధ్యక్షులుగా డాక్టర్ కోగిల సుబ్రమణ్యం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వినాయక రెడ్డి, కట్టుబోయిన గంగయ్య, కార్యదర్శులుగా పి.మణి నాయుడు, టి.మోహన్, చెంగల్ రాయులు ఎన్నుకోబడ్డారు. శనివారం వీరిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు.

సబ్ స్టేషన్ మరోచోట ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - తడ: తడ మండలం, చినమాంబట్టు హరిజనవాడకు చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి సమీపంలో సబ్ స్టేషన్ వద్దని ట్రాన్స్‌కో అధికారులకు శనివారం విజ్ఞప్తి చేశారు. ఏపిఐఐసి మాంబట్టు సెజ్‌లో వున్న ఇండస్ కాఫీ పరిశ్రమ సమీపాన గల మాంబట్టు హరిజనవాడకు సమీపాన ఏపి ట్రాన్స్‌కో అధికారులు ఏపి ట్రాన్స్‌కో ఏర్పాటు చేసే 130-కేవీ సబ్ స్టేషన్ పనులు మొదలు పెట్టేందుకు రాగా, వారిని స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కనీసం స్థానిక రెవెన్యూ, పంచాయితీ అధికారులకు, గ్రామ ప్రజా ప్రతినిధులకు తెలపకుండా జేసీబీలతో వచ్చి సదరు స్థలాన్ని చదును చేయడాన్ని గ్రామ మహిళలు అడ్డుకొని పనులు ఆపవలసిందిగా కోరారు. అందు బాటులో ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ, పారిశ్రామిక అవసరాల కోసం ఏర్పాటుచేసే సబ్ స్టేషన్ కోసం గ్రామ అవసరాలకు పనికి వచ్చే స్థలాన్ని ఎంపిక చేయడం సరికాదన్నారు. గతంలో సబ్ స్టేషన్ కోసం చూపిన స్థలం కాకుండా దాన్ని మరో చోటుకు మార్చడం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు తమకు వచ్చిన మ్యాపింగ్ ప్రకారమే పనులు చేస్తున్నామని అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ అధికారులకు తెలుపుకోవాలని ట్రాన్స్కో డిఈ బలరాం మూర్తి గ్రామస్తులకు తెలిపారు. సమాచారం అందుకున్న తడ ఎస్సై కొండప్ప నాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడారు. మీ అభ్యంతరాలను సోమవారం రెవెన్యూ అధికారులకు తెలిపి అక్కడ నుండి మార్పు చేసుకోవాలని సూచించారు. వివాదం తేలే వరకు పనులు అభ్యంతరం లేనిచోట కొనసాగించాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. ఈ పరిశీలనలో సర్పంచ్ రమణయ్య, ఎంపిటిసి శ్రీపతి బాబు, ట్రాన్స్కో ఏఈ సురేష్, తడ ఏఈ మురళి పాల్గొన్నారు.

ఎస్వీయూలో డిఎస్టి నిపుణుల బృందం

ప్రజాశక్తి - క్యాంపస్ : భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం (డిఎస్టి), తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో శని, ఆదివారాలలో ప్రాజెక్టులను మూల్యాంకనం చేయడానికి సబ్జెక్ట్ నిపుణుల కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తోంది. డి.యస్.టి. నియమించిన ఉన్నత స్థాయి నిపుణుల బృందం, ఈ కార్యక్రమంలో పలు ప్రాజెక్టులు సమీక్షిస్తోంది. భౌతిక, హైబ్రిడ్ పద్ధతుల ద్వారా మొత్తం 12 మంది విషయ నిపుణులు మూల్యాంకన ప్రక్రియలో పాల్గొంటారని తెలిపారు.

ఒకరోజు ముందుగానే సామాజిక పెన్షన్ల పంపిణీ

లబ్ధిదారులకు పెన్షన్ అందచేస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజాశక్తి - నాయుడుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి శనివారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధి, బీడీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు, టీడీపీ నాయకులు పోట్లపూడి రాజేష్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, షేక్ షరీఫ్, నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిధిలో..

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో సామాజికి పెన్షన్ పంపిణీ శనివారం ఉదయం 5 గంటల నుండి ప్రారంభించినట్లు ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చాటూరు మండలం, పులికుంద్రం గ్రామంలో..

ప్రజాశక్తి - పిచ్చాటూరు: శనివారం పిచ్చాటూరు మండలం, పులికుంద్రం గ్రామంలో నిర్వహించిన ఎన్.టీ.ఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఏఎంసీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి, సర్పంచ్ దిలీప్ రాజు, టీడీపీ సీనియర్ నాయకులు పద్దు రాజు, సుమాంజాలి, రామచంద్ర రాజు, ఆయకట్టు చైర్మన్ రవి, ఎంపీటీసీ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు, విఘ్నేశ్వరపురంలో..

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, విఘ్నేశ్వర పురంలో శనివారం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ లబ్ధిదారులకు పించన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, ఇశ్రాయిల్ కుమార్, ప్రణీత్ యాదవ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం, ఎస్టీ కాలనీలో..

ప్రజాశక్తి - రామచంద్రపురం : శనివారం మండలంలోని రామచంద్రాపురం ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి టిఎన్ శోభన్ బాబు, తహసిల్దార్ కే వెంకటరమణ, ఎంపీడీవో ఇందిర, ఈవోపీఆర్డి శ్రీనివాసులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తడుకు పంచాయతీ పరిధిలో..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: శనివారం తడుకు పంచాయితీ పరిధిలోని తడుకు, టి.ఆర్.కండ్రిగ ఎస్టీ కాలనీల్లో తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్ ఆధ్వర్యంలో సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో 94.17 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సామాజిక భద్రత పెన్షన్లను తిరుపతి జిల్లాలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఉదయం నుండి పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రానికి 94.17 శాతం పంపిణీ పూర్తిచేశామని తెలిపారు. ఏదేని కారణాల చేత పింఛన్ లబ్ధిదారుడికి చేరకపోతే జూన్ రెండవ తేదీన సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుడికి పింఛన్ అందివ్వనున్నట్లు పిడి శోభన్ బాబు తెలిపారు.

సంగీత పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాద స్వరం, డోలు పాఠశాలలో పలు కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి జూన్ 02వ తేదీ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 27వ తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయని, హాస్టల్ వసతి ఉందని పేర్కొన్నారు. వివరాలకు 9440793205, 9848374408 ఫోన్‌లో సంప్రదించాలన్నారు.

నూతన లేబర్ ఆఫీసర్‌గా మధుబాబు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు లేబర్ ఆఫీసర్‌గా మధుబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పుంగనూరులో పనిచేసిన ఆయన పుత్తూరులో చైల్డ్ లేబర్ నిర్మూలన కోసం కృషి చేస్తామన్నారు. కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్మికులు అందరూ జీవిత పాలసీ చేసుకోవాలని సూచించారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షలు, అంగ వైఫల్యం చెందితే 2 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రవిచంద్రను పరామర్శించిన గాలి మురళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : తొట్టంబేడు మండలం కొణతనేరి పంచాయతీ గురప్పనాయుడు కండ్రిగ దళితవాడకు చెందిన టీడీపీ సీనియర్ నేత రవిచంద్రను ఆ మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు పరామర్శించారు. రవిచంద్ర కుమార్తె శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మురళీ నాయుడు ఆమె మృతదేహానికి నివాళి అర్పించారు. రవిచంద్రకు ధైర్యం చెప్పి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట గోగినేని భాస్కర్ నాయుడు, కుప్పయ్య, కిలారి, వివేక్ చౌదరి, బాబు, జనార్ధన్ తదితరులున్నారు.

టోల్ చార్జీలు కట్టలేదని వాగ్వాదం

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం, మేర్లపాక టోల్గేట్ వద్ద టోల్ చార్జీలు చెల్లించలేదని టోల్ గేట్ నిర్వహక సిబ్బంది తిరుపతి నుండి శ్రీకాళహస్తికి వెళుతున్న ఓ ఆర్టీసీ బస్సును శనివారం నిలిపివేశారు. శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో అధికారులకు వారం నుంచి సమాచారం ఇస్తున్నా సరైన డాక్యుమెంట్లు అందజేయలేదని, దీంతో టోల్ చార్జీలు కట్టాలంటూ బస్సును అడ్డుకోవడం జరిగిందని టోల్ ప్లాజా మేనేజర్ శేషు తెలిపారు. ఓ ప్రయాణికుడు టోల్గేట్ నిర్వహక సిబ్బందితో బస్సులో 55 మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ప్రశ్నించగా మాకు సంబంధం లేదని, ఆర్టీసీనే అడగండని టోల్గేట్ సిబ్బంది మొండి వైఖరిగా ప్రవర్తించారని తెలిపారు.

బ్రహ్మయ్య చౌదరి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - రామచంద్రాపురం : తిరుపతి రూరల్ రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వో గా పని చేస్తూ పదవీ విరమణ పొందుతున్న పులివర్తి బ్రహ్మయ్య చౌదరి సేవలు చిరుస్మరణీయమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కొనియాడారు. శనివారం రెవెన్యూ కార్యాలయంలో బ్రహ్మయ్య చౌదరి పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బ్రహ్మయ్య చౌదరి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మోహన్, తహసిల్దార్ రామాంజనేయులు నాయక్, డిప్యూటీ తాసిల్దార్ జయంత్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రసాభాసగా మున్సిపల్ సమావేశం

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్: ప్రజా సమస్యలను ప్రస్తవించకనే, పాలకవర్గం సమావేశంలో రాజీకీయాలు మాట్లాడటం సబబేనా అం టూ పుత్తూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాలి జీవరత్నం నాయుడు నిలదీశారు. శనివారం పుత్తూరు మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ హరి అధ్యక్షతన నిర్వహించారు. మందుగా మున్సిపల్ అజెండా అంశాలను వినిపిస్తూ, అజెండా అంశాలను మాత్రమే చర్చించాలని, తర్వాత సమస్యల గురించి మాట్లాడాలని తెలిపారు. దీంతో వైస్ చైర్మన్ జయప్రకాష్ మాట్లాడుతూ అధికార పార్టీ ఒత్తిళ్లతో ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని తొలగించడం అన్యాయమని, ఎవరు చెప్పి ఉద్యోగిని తొలిగించారో చెప్పాలని కమిషనర్ మంజునాథ గౌడాపై మండిపడ్డారు. కమీషనర్ సమాధానం ఇస్తూ అవుట్ సోర్సిగ్ ఉద్యోగిపై పలు ఫిర్యాదులు రావడంతో అమెను విధుల నుండి తొలగించాల్సి వచ్చిందని, రాజీకీయ ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. దీంతో టీడీపీ కౌన్సిలర్లు గాలి జీవరత్నం నాయుడు, జాన్ కెన్నడి మాట్లాడుతూ అజెండా అంశాలను ప్రస్తవించకుండా, సభ సమయాన్ని వృధా చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ విషయంగా వైసీపీ, టీడీపీ కౌన్సిలర్లు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అజెండాలోని 2, 23, 24 వ వార్డులలో అభివృద్ధి పనులను మాత్రమే అమోదించుకుని, సభను అర్ధాంతరంగా ముగించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు. అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సాధన కోసం రేపు రాష్ట్రవ్యాప్త ఉద్యమం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం తిరుపతి సిపిఐ కార్యాలయంలో నగర కార్యవర్గ సమావేశం బండి చలపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పిన చంద్రబాబు హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, ఎన్ డి రవి, శివ, కె వై రాజా, పద్మనాభ రెడ్డి, రామకృష్ణ, ఉదయ్, డాక్టర్ ఎం ప్రసాద్, డాక్టర్ బలరాం, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యం : ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యమని, సిబ్బంది అరోగ్యంగా ఉంటే విధులలో ఉత్సాహంగా పని చేయగలరని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. పోలీసుల ఆరోగ్యం కోసం నూతన వసతులతో ఏర్పాటయిన పోలీసు హాస్పిటల్‌ను ఎస్పి శనివారం ప్రారంభించారు. సుమారు 8 లక్షల రూపాయలతో పోలీస్ యూనిట్ హాస్పిటల్ ఏర్పాటు, అధునాతనమైన వైద్య పరికరాలు కొనుగోలు చేయడం తోపాటు హాస్పిటల్‌కు సిబ్బందికి కావాల్సిన ఫర్నిచర్ ను ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పిలు వెంకట్ రావు, శ్రీనివాస్ రావు, పోలీస్ హాస్పిటల్ డాక్టర్ మాధురి, డీఎస్పీలు, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌ను కలిసిన జేబీ శ్రీనివాస్



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును తిరుపతికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు జేబీ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. చైర్మన్‌గా బిఆర్ నాయుడు తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులకు భక్తిశ్రద్ధలతో ప్రణాళిక బద్ధంగా దర్శనం ఏర్పాట్లు, అన్నదాన వితరణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారని, గతంతో పోల్చుకుంటే ఇప్పుడు ఎంతో మెరుగైన సౌకర్యాలు టీటీడీ అందిస్తోందని భక్తులే చెబుతున్నారని జేబీ శ్రీనివాస్ తెలిపారు.

స్టార్టర్ దొంగలతో జాగ్రత్త

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మోటారు స్టార్టర్లు పగలగొట్టి రాగి తీగలను దొంగలిచే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని తొట్టంబేడు సీఐ తిమ్మయ్య రైతులకు సూచించారు. శనివారం ఆయన తొట్టంబేడు మండలంలోని వివిధ గ్రామాల రైతులతో సమావేశమై అప్రమత్తం చేశారు.

IN THE COURT OF SUBORDINATE COURT , AT POONAMLLEE

IN

M.C.O.P. NO.61/2023

GOPI ...Petitioner

-Vs –

JOGEENDRANATH BENERJI.P NO.379, Bairangipetteda, Tirupati town,(dist) PIN.517501 ...RESPONDENT

PAPER PUBLICATION

The above said m.c.o.p.no.61/2023 was posted on 12.06.2025for your appearance and counter .kindly take notice and appear the court on the above hearing date by in person or in a petitioner .if you are not appearing before the Honble court the case will be decided on mertis

Mr. S.VINOTH KUMAR
B.A.L.L.B,(HONS)
COUNCIL FOR PETITIONER

IN THE COURT OF SUBORDINATE COURT , AT POONAMLLEE

IN

M.C.O.P. NO.62/2023

Praveen ...Petitioner

-Vs –

JOGEENDRANATH BENERJI.P NO.379, Bairangipetteda,Tirupati Town, (dist) PIN.517501 ...RESPONDENT

PAPER PUBLICATION

The above said m.c.o.p.no.62/2023 was posted on 12.06.2025for your appearance and counter .kindly take notice and appear the court on the above hearing date by in person or in a petitioner .if you are not appearing before the Honble court the case will be decided on mertis

Mr. S.VINOTH KUMAR
B.A.L.L.B,(HONS)
COUNCIL FOR PETITIONER

క్రైం న్యూస్

బైక్, లారీ ఢీ.. వ్యక్తి మృతి

ప్రమాదంలో మృతి చెందిన అర్జున (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - నాగలాపురం: ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బైటకొడియం బేడులో శనివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బైటకొడియంబేడు హరిజన వాడకు చెందిన అర్జున (49) కూలీ పని చేసుకుని జీవనం సాగించేవాడు. శనివారం ఉదయం తన సొంత పనుల నిమిత్తం ఇంటి వద్ద నుంచి నందనం గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్లి, తిరిగి ఇంటికి వస్తుండగా తిరుపతి వైపు వెళ్తున్న ఓ కంటైనరు లారీ వెనుక నుంచి ఢీకొనడంతో అర్జున్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని నాగలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషయమం కావడంతో అర్జున్ మృతి చెందినట్లు వైద్యాధికారి తెలిపారు. అర్జున్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు శోక సముద్రంలోకి మునిగిపోయారు. లారీ డ్రైవరు పరారవడంతో పోలీసులు లారీని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అర్జున్ మృత దేహాన్ని సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు.

5న ఏపీ లాసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - క్యాంపస్ : జూన్ 5న ఏపి లాసెట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని పద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్, లా సెట్ చైర్మన్ ప్రొఫెసర్ ఉమ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 27,253 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది నాలుగువేల మంది ఎక్కువగా దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి 10.30 వరకూ ఆన్‌లైన్‌పరీక్ష ఉంటుంది. ఉదయం 8.30 గంటలకే పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి ఉండబోదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 133 కేంద్రాల్లో పరీక్షలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో మొదటిసారిగా ట్రాన్స్‌జెండర్ ఏపి లాసెట్‌కు దరఖాస్తు చేశారన్నారు. ఆన్‌లైన్‌లో ఇప్పటికే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారని, విశాఖపట్నం నుంచి 3,334 మంది విద్యార్థులు పరీక్షకు అప్లై చేశారన్నారు. అత్యల్పంగా అనకాపల్లిలో 97 మంది చేశారన్నారు. 6న తాత్కాలిక కీ విడుదల చేస్తామని, 16న మెయిన్ కీ విడుదల ఉంటుందన్నారు. 22న రిజల్టు విడుదల చేస్తామన్నారు.

వేమన విజ్ఞాన కేంద్రంలో ముగిసిన వేసవి శిక్షణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి : వేమన విజ్ఞాన కేంద్రంలో రోటరీక్లబ్ తిరుపతి వారి సహకారంతో ఏప్రిల్ 28-మే 31 తేదీల్లో వేసవి శిక్షణా శిబిరం జరిగింది. ముగింపు సభకు నడ్డినారాయణ అధ్యక్షత వహించారు. వేసవి సెలవుల్లో పిల్లలు సెల్ మాయాజాలంలో పడకుండా ఆటపాటలతో మానసిక, శారీరక ఒత్తిడిని తట్టుకుని, చదువులంటే కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివేలా ఆటలు, పాటలు, డ్యాన్సులు, నీతి కథలతో సమ్మర్ క్యాంప్ నడిచింది. పిల్లలకు కథలు, గ్రామర్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. మల్లారపు నాగార్జున, సీనియర్ న్యాయవాది రొటేరియన్ మట్టా పురుషోత్తంరెడ్డి, హేమచంద్ర, అర్చన, వెంకటాద్రి, ఆమూరి సుబ్రమణ్యం, క్రిష్ణస్వామిరాజు, శివశంకర్, క్రిష్ణకుమారి, బాలాజీచౌదరి, గోపాల్, మద్దూరు మునిరాజ, రెడ్డెప్ప, వినయలత పాల్గొన్నారు.

పార్కులను శుభ్రంగా ఉంచండి : కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నగరంలోని ఎన్.జీ.ఓ. కాలనిలో పార్కుతో పాటు అన్ని పార్కులను శుభ్రంగా ఉంచాలని కమిషనర్ మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ పరిధిలోని 40వ వార్డులో పారిశుధ్య పనులను, పార్కును కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కులో పిచ్చి మొక్కలు తొలగించి పూలమొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి,తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి , డి.ఈ.లు వెంకటప్రసాద్, శిల్పా ,సర్వేయర్ కోటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

4న చంద్రగిరి కోటలో యోగాంధ్ర : కలెక్టర్

తిరుపతి టౌన్ : జూన్ 4న చంద్రగిరి కోట వద్ద నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు, యువత పాల్గొనేలా చూడాలని కలెక్టర్ వెంకటేశ్వర్ చెప్పారు. శనివారం సాయంత్రం యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా చంద్రగిరి కోట వద్దఉ న్న నిర్వహించే కార్యక్రమంపై జేసీ శుభం బన్సల్, ఆర్డీవో రామ్మోహన్, పర్యాటక శాఖ ఆర్‌డి రమణ ప్రసాద్, జిల్లా పర్యటక శాఖ అధికారి జనార్దన్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డిలకు దిశానిర్దేశం చేశారు.

ఏపీఎస్పీడీసీఎల్ అధికారుల సేవలు అమూల్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఏపీ ఎస్పీడీసీఎల్ లో అధికారుల సేవలు అమూల్యమని సీఎండి సంతోష్ రావు తెలిపారు. డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసీ) అండ్ చీఫ్ జనరల్ మేనేజర్/ఫైనాన్స్ వై. లక్ష్మీ నరసయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి. జనార్దన్, అసిస్టెంట్ ఇంజనీర్ శివప్రసాద్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ దాస్ బాబు శనివారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంతోష రావు మాట్లాడుతూ వివిధ హోదాల్లో వారు వినియోగదారులకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు వరకుమార్, జానకిరామ్, ఆది శేషయ్య, ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రెటరీ గోపాలకృష్ణ, జనరల్ మేనేజర్లు మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, మురళీ కుమార్, వెంకట రాజు, చక్రపాణి, సూపరింటెండింగ్ ఇంజనీర్లు సురేంద్ర నాయుడు, శేషాద్రి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలకు విలువివ్వండి

ప్రజాశక్తి - తిరుమల: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తుల కోసం టీటీడీ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం సరికాదని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. వేసవి సెలవుల కారణంగా తిరుమలలో అధిక రద్దీ నెలకొనడంతో శిలాతోరణం దగ్గర మొదలవుతున్న దర్శన క్యూలైన్లను ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిన్న ఓ వ్యక్తి దర్శన క్యూలైన్‌లో అన్న ప్రసాదాలు అందలేదని నినాదాలు చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆయనను సంప్రదించి ఆరా తీయగా అసహనంతో నినాదాలు చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పొగాకు.. జోలికి పోగాకు..

బుచ్చినాయుడ కండ్రిగలో..

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మే 31, శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా, బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి క్యాన్సర్, టీబీ, హృదయ సంబంధ వ్యాధులపై అవగాహన కల్పించారు. పొగాకు ఉత్పత్తులయిన సిగరెట్లు, బీడీ, గుట్కా, పాన్ పరాగ్ మొదలైన వాటితో వచ్చే ఆరోగ్య సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశాలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకుతో ప్రాణాలకు ముప్పు..

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పొగాకుతో ప్రాణాలకు ముప్పు ఉందని గూడూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా పేర్కొన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గూడూరు ఏరియా ఆసుపత్రి సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వాడకంతో కలిగే

గూడూరులో..

ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్ మోహన, డాక్టర్ ప్రసన్న, సోషల్ వర్కర్ లలిత, హెల్త్ సూపర్వైజర్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

దురలవాట్లు మానుకోండి : డాక్టర్ బాల కృష్ణ నాయక్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి స్విమ్స్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎంహెచ్వో మాట్లాడుతూ పొగ త్రాగడం, గుట్కా సేవించడం ఆల్కహాల్ తీసుకోవడం వంటి దురలవాట్ల వలన ఊపిరి తిత్తులు దెబ్బ తినడం, కాన్సర్, హృదయ సంబంధిత వ్యాధులు సోకే ప్రమాద ముందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, మెటర్నటి హాస్పిటల్

తిరుపతి స్విమ్స్‌లో..

సూపరింటెండెంట్ డాక్టర్ పార్ధ సారధి రెడ్డి, డిపిఎమ్ ఓ డాక్టర్ శ్రీనివాసరావ్, డిప్యూటి డిఎమ్ హెచ్ ఓలు డాక్టర్ మృదుల వాణి, డాక్టర్ మురళి కృష్ణ, ఎన్ సిడి/ సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యత పెంపొందించుకోవాలి

వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - రామచంద్రాపురం: విద్యార్థులు విద్యతోపాటు వ్యాస రచన, చిత్రలేఖనంపై నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఎన్సిసి గ్రూప్ కమాండెంట్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే సూచించారు. శనివారం వెరిటాస్ సైనిక స్కూల్ ఆవరణలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్యాడెట్లకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సురేష్ కుమార్, క్యాంపు పర్యవేక్షకులు గుణశేఖర్, శ్రీనివాసులు, రాజశేఖర్, ఏఎన్ ఓలు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

వరసిద్ధుడి వార్షిక బ్రహ్మోత్సవం

బ్రహ్మోత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండల పరిధి, కైలాసపురంలో వెలిసిన వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో శనివారం వార్షిక బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న తహాశీల్దార్ వెంకటరమణ

ప్రజాశక్తి - రామచంద్రపురం : రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహాశీల్దార్ వెంకటరమణ సూచించారు. శనివారం మండలంలోని చిట్టత్తూరు దళితవాడలో ఆయన దళితుల పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వో వెంకటరమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లతో సమావేశం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న రేషన్ సరుకుల నూతన విధానంపై రేషన్ డీలర్లతో శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో తహశీల్దారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల నుండి నిత్యవసర సరుకులను పంపిణీ చేయు విధానం తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఈ విషయమై రేషన్ డీలర్లకు, విఆర్ఓలకు సూచలిచ్చామని తెలిపారు. లబ్దిదారులు రేషన్ డీలర్ వద్ద సరుకులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహాశీల్దారు అశోక రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గురు స్వామి, డీలర్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్ల ఇబ్బందులు పరిష్కారం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుమల తిరుపతి టాక్సీ డ్రైవర్లు తమ ఇబ్బందులను, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం తిరుపతి జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో, సెక్టర్ 3 శైలేంద్ర కుమార్‌ను కలిసి డ్రైవర్లు పడుతున్న కష్టాలు వివరించి, వెంటనే వారికి ఉపశమనం కలిగించాలని, జీబు ఓనర్లకు, డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. శైలేంద్ర కుమార్ తక్షణమే స్పందించిన టాక్సీ, జీబ్, డ్రైవర్లకు, ఓనర్లకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా తిరుమల ట్రాఫిక్ సిఐను కూడా కలిసి వారికి ట్రాఫిక్ సమస్యలపై, డ్రైవర్లు పడుతున్న సమస్యలపై వివరించి, పదేపదే చలానాలు వేయడం వల్ల వారు సంపాదించింది ఇంటికి కూడా తీసుకొని వెళ్లలేకపోతున్నారని, దీనిపై చర్యలు చేపట్టి తగిన న్యాయం చేకూర్చాలని జనసేన నేతలు కోరగా.. సిఐ సానుకూలంగా స్పందించి, మరొకసారి ఇలా జరగకుండా చూస్తామని హామీ ఇచ్చి, జీప్ డ్రైవర్లు, ఓనర్లు ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ.. అవసరమైన డాక్యుమెంటేషన్‌ను సరిగా పెట్టుకోవాలని, రూల్స్ అతిక్రమించకుండా చూసుకోవాలని తెలిపారు. యూనియన్ లీడర్లు రికార్డ్స్ సరిగా పెట్టుకుని, రూల్స్ అతిక్రమించకుండా నడుపుకోవాలని జీబు డ్రైవర్లకు, ఓనర్లకు సూచించారు.

1న స్థానికులకు శ్రీవారి దర్శన టోకెన్ల జారీ

ప్రజాశక్తి - తిరుమల: ప్రతి నెలా మొదటి మంగళవారం (జూన్ 3వ తేది) స్థానికులకు కల్పించే శ్రీవారి దర్శన సౌకర్యంలో భాగంగా జూన్ 1వ తేది ఆదివారం స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనుంది. ఈ మేరకు తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఉదయం 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని గమనించి తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానిక భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సిందిగా అధికారులు సూచించారు.

చిత్తూరు కైలాస ధామం నిర్మాణానికి ఎమ్మెల్యే ఆరణి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చిత్తూరు కైలాస ధామం నిర్మాణానికి తన వంతు సహకారంగా నాలుగు లక్షల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను తిరుపతి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ చిత్తూరు ప్రజల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జనసేన ఇన్చార్జ్ ఆరణీ శివకుమార్, లైన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్, చిత్తూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు చల్లూరు ద్వారకనాథ్, ఆరూరు రామమూర్తి, చిలంకూరు వెంకటేష్, ఓఆర్ నాగేంద్ర, శ్రీనివాసమూర్తి, బైసాని చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీహరి రావుకు సన్మానం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో శనివారం స్విమ్స్ పాత డైరెక్టర్ కార్యాలయంలో ఎ.పి. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావును ఘనంగా సన్మానించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.. తిరుపతికి చెందిన ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ డి.శ్రీహరి రావు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్‌గా నియమితులయ్యారని, రేడియాలజి విభాగంలో విశిష్ట అనుభవం కలిగిన డాక్టర్ శ్రీహరి రావు స్విమ్స్ హాస్పిటల్‌లో కూడా కొంత కాలం పనిచేశారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కౌన్సిల్ సభ్యులలో డాక్టర్ డి.శ్రీహరి రావు ఒకరుగా వుండటం సంతోషదాయకమన్నారు. డాక్టర్ శ్రీహరి రావు గతంలో ఎ.పి. మెడికల్ వైస్ చైర్మన్‌గా కూడా పనిచేశారని, వివిధ వైద్య సంఘాలలో ముఖ్య పాత్ర పోషించారనీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, ఎ.పి.నర్సింగ్ హోమ్స్, హాస్పిటల్స్ అసోసియేషన్‌కు నాయకత్వం వహించారని ఆయన రాష్ట్ర వ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొన్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా డా.డి శ్రీహరి రావు మాట్లాడుతూ, వైద్యులకు సులభతరం కోసం వర్చువల్ పద్ధతిలో సి.ఏం.ఇ, గెస్ట్ లెక్చరర్ వంటి వాటిని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని, వైద్యుల ప్రత్యేక సదుపాయాల కోసం గ్రీవెన్స్ సెల్‌ను, వాట్సాప్ సేవలను త్వరలో అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. వైద్యుల మెడికల్ సర్టిఫికేట్ రెన్యువల్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్.ఎం.ఓ. డాక్టర్ కోటిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6 నుండి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: అప్పలాయగుంట, శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 06 నుండి 15వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందుకోసం జూన్ 03వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 6వ తేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. జూన్ 10వ తేదీ సాయంత్రం 4.30 – 6.30 గంటల మధ్య స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రూ.500/- చెల్లించి గృహస్తులు (ఇద్దరు) ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.